RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 359 గురువారం 20-11-2025 పేజీలు : 8

## గాజాపై మరోసారి ఇజ్రాయెల్ దాడి .. 22 మంది మృతి



పాలస్తీనాలోని గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ మరోసారి దాడులు చేసింది. భారత కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దళం (ఐఏఎఫ్) గాజాను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో మొత్తం 22 మంది ప్రాణాలు కోల్పోయినట్లు గాజా డిఫెన్స్ ఏజెన్సీ అధికారికంగా ప్రకటించింది.గాజా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, గాజా నగరంలో 12 మంది, ఖాన్ యూనిస్ ప్రాంతంలో మరో 10 మంది మరణించారు. ఈ మృతుల సంఖ్యను హమాస్ వర్గాలు ధ్రువీకరించాయి.యితే, ఈ దాడులపై ఇజ్రాయెల్ మిలిటరీ భిన్నమైన వాదన వినిపిస్తోంది. తమ దేశంపై దాడి చేసేందుకు హమాస్ ఉగ్రవాదులు సిద్ధమవు తున్నారన్న సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించినట్లు పేర్కొంది.

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ



- లేఖపై సంతకం చేసిన వారిలో రిటైర్డ్ న్యాయమూర్తులు, మాజీ అధికారులు, సైనికాధికారులు, రాయబారులు
- సొంత రాజకీయాల కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం
- అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్న ప్రముఖులు

2లో

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి: కవిత



- సౌదీ బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్
- ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే అందించాలని విజ్ఞప్తి

2లో

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత... బంగ్లాదేశ్ కీలక నిర్ణయం



- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు

2లో

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలైంది. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అంతకు ముందు నెక్లెస్ రోడ్‌లో ఆమె విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

**కోటి మంది మహిళలకు చీరలు :**

తెలంగాణ వ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు అందజేస్తారు.



- ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించిన సీఎం రేవంత్
- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, పొంగులేటి
- ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ జరుగుతోందని మండల కేంద్రాల్లో ఘనంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చీరల పంపిణీ కోసం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని, మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో చీరల పంపిణీ జరగాలని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, ఆర్థికంగా మహిళలను నిలబెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోన్నట్లు చెప్పారు.

**గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మందికి :** మహిళలకు చీరలు పంపిణీ చేసి వారి వివరాలు సేకరించాలన్న సీఎం రేవంత్, దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని, మొత్తం కోటి మంది మహిళలకు చీరల పంపిణీ తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాల సమన్వయంతో చీరల పంపిణీ జరగాలని ఆదేశించారు. "శిల్పారామంలో

మిగతా 2లో

## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది : కోయంబత్తూరులో ప్రధాని మోదీ



- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం
- పీఎం కిసాన్ నిధులు విడుదల
- తమిళ భాషను ప్రశంసించిన ప్రధాని

**ఢిల్లీ :** తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంత గానో ఆకట్టుకుందని, కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, "పాండియన్ ప్రసంగం తమిళంలో ఉండటం వల్ల అద్భుతం గా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండే దని పించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు

మిగతా 2లో

## మహిళా ఉగ్రవాదుల దళంతో ఇండియాపై దాడికి జైషే ప్లాన్..

- టెర్రరిస్టుల కిట్ల కోసం డిజిటల్‌గా నిధుల సేకరణ!
- భారత్‌పై మరో ఆత్మాహుతి దాడికి జైషే మహ్మద్ సన్నాహాలు ఈసారి మహిళా దళాన్ని రంగంలోకి దించే అవకాశం
- పాక్ యాప్‌ల ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు నిధుల సేకరణ ఎర్రకోట పేలుళ్ల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన కీలక ఆధారాలు
- ఒక్కో ఉగ్రవాదికి రూ. 6,400 చొప్పున విరాళాలు వసూలు

2



## హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

- హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం, రాష్ట్రం 50:50 వాటా
- నగరంలో అదనంగా 160 కి.మీ. మెట్రో లైన్ల నిర్మాణంపై ప్రతిపాదనలు
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్న కేంద్రం
- మూసీ నది అభివృద్ధికి అమృత్ పథకం కింద నిధులు అమరావతి అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ

2



## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు



- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో రేపు ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

**బీహార్ :** ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నిక య్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్ ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ

మిగతా 2లో

## ఒకరిని అరెస్ట్ చేసినంత మాత్రాన ఆగదు... ఒకడు పోతే మరొకడు వస్తాడు: సీవీ ఆనంద్



- సైబర్ నేరాలు ఆగడం అసాధ్యమన్న సీవీ ఆనంద్
- పెద్ద దొంగల ముఠాను పట్టుకున్నంత మాత్రాన దొంగతనాలు ఆగాయా? అని ప్రశ్న
- మనిషి అనేవాడు ఉన్నంత కాలం నేరాలు జరుగుతూనే ఉంటాయని వ్యాఖ్య

**హైదరాబాద్ :** పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్ట్ కావడంతో పైరసీకి అడ్డుకట్ట పడినట్లేనని చాలామంది భావిస్తున్నారు. ఈ అరెస్ట్‌తో సైబర్ నేరాలు ఆగిపోతాయా అనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీవీ ఆనంద్ 'ఎక్స్' వేదికగా కీలక వ్యాఖ్యలు

మిగతా 2లో

## ఐబొమ్మ రవికి మరో షాక్... పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు




2

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు కేటాయించాం. ఆన్‌లైన్ మార్కెట్ కోసం అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నాం. మహిళల ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది హిళలలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామన్న సీఎం, అద్దె బస్సులకు వారిని యజమానులను చేశామని అన్నారు. స్కూల్స్ యూనిఫారం కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించామని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ కోసం అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి' పేరుతో పండగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. అర్హులైన మహిళందరికీ చీరలు ఇస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి తెలిపారు.

**ధాన్యం కొనుగోళ్ల బాధ్యత మహిళా సంఘాలకే :**

సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని మహిళలందరినీ తోబుట్టువుగా భావించి ప్రభుత్వం చీరల పంపిణీ చేపట్టిందని తెలిపారు. బస్సులకు మహిళలను యజమానులను చేశామని సీఎం తెలిపారు. యునిఫాంలు కుట్టే బాధ్యతను అప్పజెప్పడం వల్ల మహిళా సంఘాలకు రూ. 30 కోట్ల ఆదాయం వచ్చిందని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో రూ. 534 కోట్ల పనులు జరిగాయని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల బాధ్యతను కూడా మహిళా సంఘాలకే అప్పగించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**నెలకు రూ.2 లక్షల లాభం :**

శిల్పారామం పక్కన వందల కోట్ల విలువైన 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించే లక్ష్యంతో అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సీఎం వెల్లడించారు. వివిధ జిల్లాల నుంచి కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. పెట్రోలు బంకు ఎలా నడుస్తోందని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతిని సీఎం అడగ్గా నెలకు రెండు లక్షల లాభం వస్తోందని ఆమె తెలిపారు. ఇతర జిల్లాల మహిళ సంఘాలను అక్కడికి తీసుకెళ్లి చూపించాలని కలెక్టర్లకు సీఎం సూచించారు.

చీరల డిజైన్లు, సైజులు బాగున్నాయని రాజన్న సిరిసిల్ల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య సీఎంకు చెప్పారు.

తమకూ ఒక యునిఫాం వచ్చిందని ఈ చీరల ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక గుర్తింపు కనిపిస్తుందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి సంతోషం వ్యక్తం చేశారు.

**కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం :**

ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రగతి, పేదల అభ్యున్నతి కోసం ప్రాణాలర్పించిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమెను సీఎం స్మరించుకున్నారు. ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా దేశ సమగ్రత, సమైక్యత కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్నారని వెల్లడించారు. ఇందిరమ్మ పాలనే ఆదర్శంగా రాష్ట్ర సర్కార్ పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది : కోయంబత్తూరులో ప్రధాని మోదీ

రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశు పోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

ప్రకృతి వ్యవసాయంలో భారత్ ప్రపంచానికి హబ్‌గా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు. రైతులు ఏడాదికి ఒక ఎకరం చొప్పున క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులు చేతులేత్తి తమ టవల్‌ను ఊపుడం చూస్తే బిహార్ గాలులు తన కంటే ముందే తమిళనాడులో వీచినట్లుగా ఉందని అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, పీఎం- కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమకానున్నాయి. 'వాతావరణ మార్పులు, నేల సారం సమస్యలకు ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడే పరిష్కారం. అధిక రసాయనాలు, పురుగుమందుల వాడకంతో నేలసారం బాగా దెబ్బతింటోంది. మిల్లెట్స్ సూపర్ ఫుడ్. వాటిని రైతులు సాగు చేయాలి. గత 11 ఏళ్లలో వ్యవసాయ రంగంలో భారీగా మార్పులు జరిగాయి. వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెండింతలయ్యాయి. వ్యవసాయాన్ని ఆధునికత దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రైతులకు సహాయం చేయడానికి అన్ని మార్గాలను విస్తృతంగా ప్రారంభించింది.

రాబోవు సంవత్సరాల్లో భారత వ్యవసాయ రంగంలో అనేక భారీ మార్పులను చూడనున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ హబ్‌గా మారే దిశలో భారత్ పయనిస్తోంది. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. దేశ యువత వ్యవసాయాన్ని ఆధునికమైన, విస్తృతి కలిగిన అవకాశంగా చూస్తున్నారు. దీనివల్ల దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.' అని ప్రధాని మోదీ అన్నారు. దక్షిణ భారత సహజ వ్యవసాయ సమ్మిట్‌ను అద్భుతంగా నిర్వహించినందుకు తమిళనాడు రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని మోదీ. 'ప్రదర్శనను చూశా. అనేక మంది రైతులతో మాట్లాడే అవకాశం వచ్చింది. మెకానికల్ ఇంజినీరింగ్, పిహెచ్‌డీ పూర్తి చేసి వ్యవసాయం చేస్తున్నవారు, నాసా నుంచి బయటకు వచ్చి వ్యవసాయం చేస్తున్నవార. అందరూ యువతను శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాలేకపోయి ఉంటే నా జీవితంలో చాలా విషయాలు కోల్పోయే ఉంటాను. ఇక్కడికివచ్చి ఎంతో నేర్చుకున్నాను. తమిళనాడు రైతుల ధైర్యానికి, మార్పును స్వీకరించే శక్తికి సెల్యూట్ చేస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు.

అంతకుముందు కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలుత రోడ్ షో నిర్వహించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రకృతి వ్యవసాయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సులో స్టాళ్లను పరిశీలించిన మోదీ, రైతులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు, పండించిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడిన ఆయన ప్రకృతి వ్యవసాయం గురించి ఆరా తీశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పీఎం కిసాన్ 21వ ఇన్‌స్టాల్‌మెంట్ నిధులను ప్రధాని విడుదల చేశారు.

2019 ఫిబ్రవరి 24న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రారంభమైంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతులకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో నిధులు విడుదలయ్యాయి. రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు %ూవీ-ఖ×ూాచీ% పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

**హైదరాబాద్ :** భాగ్యనగర మెట్రో రైల్ విస్తరణ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరించుకోవాలని యోచిస్తున్నట్టు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్‌లో అదనంగా 160 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రులు, అధికారుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు.

ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తో కలిసి ఖట్టర్ విలేకరులతో మాట్లాడారు. "మెట్రో విస్తరణ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. ఏ లైన్లకు ఆమోదం తెలపాలనే దానిపై మార్చి నాటికి కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది" అని ఖట్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఉన్న హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు ప్రాథమికంగా అంగీకారానికి వచ్చిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మెట్రోను విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

**విశాఖ, విజయవాడ మెట్రోలు, అమరావతి అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో కూడా మెట్రో ప్రాజెక్టులకు డిమాండ్ ఉందని మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. ఆ ప్రతిపాదనలను కూడా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామ న్నారు. అమరావతిని ప్రధాన నగరంగా అభివృద్ధి చేసే ఆలోచన కూడా కేంద్రానికి ఉందని, ప్రస్తుత ప్రణాళికల ఆధారంగా అవసరమైన నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.

**మూసీ ప్రక్షాళనకు కేంద్రం చేయూత**

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపైనా ఖట్టర్ మాట్లాడారు.

"మొదటి దశలో 9 కిలోమీటర్ల మేర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతి 5 కిలోమీటర్లకు ఒక మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. మూసీ ప్రక్షాళన కు అమృత్ పథకం, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ద్వారా నిధులు సమకూరుస్తాం" అని వివరించారు. ఇదే సమయంలో, పట్టణాభివృద్ధికి కేటాయించిన నిధులను రాష్ట్రాలు సక్రమంగా ఎందుకు వినియోగించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మూసీ నది నీటి నాణ్యతను పరీక్షించేందుకు ఒక టెస్టింగ్ ల్యాబొరేటరీకి ఆమోదం లభించిందని, హైదరాబాద్ మెట్రోకు 50:50 వాటా పద్ధతిపై చర్చలు జరిగాయని ధ్రువీకరించారు.

## ఒకరిని అరెస్ట్ చేసినంత మాత్రాన ఆగదు... ఒకడు పోతే మరొకడు వస్తాడు: సీవీ ఆనంద్

చేశారు. ఒకరిని అరెస్ట్ చేసినంత మాత్రాన సైబర్ నేరాలు లేదా పైరసీ పూర్తిగా ఆగిపోతాయని అనుకోవడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఐబొమ్మ నిర్వాహకుడు సుమారు 50 లక్షల మంది యూజర్ల డేటాను డార్క్ వెబ్‌లో అమ్మినట్లు తేలడంతో ఆ సైట్‌ను సందర్శించిన వారిలో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో సీవీ ఆనంద్ స్పందిస్తూ.. "హ్యాకర్లు, హ్యాకింగ్ అనేవి నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. ఒకడు పోతే మరొకడు వస్తాడు, వాడు కూడా మరింత అధునాతన టెక్నాలజీతో నేరాలకు పాల్పడతాడు" అని పేర్కొన్నారు. పెద్ద దొంగల ముఠాలను పట్టుకున్నంత మాత్రాన దొంగతనాలు, మోసాలు ఆగిపోయాయా? అని ఆయన ప్రశ్నించారు. మనిషి ఉన్నంతకాలం ఇలాంటి నేరాలు జరుగుతూనే ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాలు పెరగడానికి సులభంగా డబ్బు సంపాదించాలనే కోరికే మూలకారణమని సీవీ ఆనంద్ విశ్లేషించారు. ఇలాంటి నేరాల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి నివారణ ఒక్కటే మార్గమని హితవు పలికారు. ప్రజలు తమ సైబర్ స్పేస్, ఆన్‌లైన్ ఖాతాల భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "జీవితంలో ఏదీ ఉచితంగా రాదు" అంటూ ప్రముఖ దర్శకుడు రాజమౌళి చెప్పిన మాటే నిజమని ఆయన పునరుద్ఘాటించారు.

## ఉదయ్‌పుర్‌కు రానున్న డొనాల్డ్ ట్రంప్ జూనియర్- డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం!

రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్ మరో డెస్టినేషన్ వెడ్డింగ్‌కు సిద్ధమవుతోంది. అమెరికన్ బిలియనీర్, వ్యాపారవేత్త కుమారుడి వివాహం నవంబర్ 21, 22వ తేదీల్లో ఉదయపుర్‌లో జరగనుంది. ఈ వివాహానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ సహా అనేక మంది వ్యాపారవేత్తలు, వీఐపీలు హాజరు కానున్నారు.ఓ ప్రముఖ అమెరికన్ వ్యాపారవేత్త కుమారుడికి ఎలిజబెత్ అనే యువతితో ఉదయ్‌పుర్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది. ఈ గ్రాండ్ వెడ్డింగ్‌లో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే, యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ తన కుటుంబంతో కలిసి మొదటిసారి ఉదయ్‌పుర్‌కు వస్తున్నారు. ఈ డెస్టినేషన్ వెడ్డింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వ్యాపారవేత్తలు, వీఐపీలు హాజరవుతారు. వ్యాపారవేత్త కుమారుడు ప్రధాన వివాహ కార్యక్రమాలు నవంబర్ 21, 22 తేదీల్లో జరగనున్నాయి. అందుకోసం సిటీ ప్యాలెస్‌లోని జగ్‌మందిర్ ప్యాలెస్, మనక్ చౌక్ లను అందంగా ముస్తాబు చేస్తున్నారు.అమెరికా అధ్యక్షుడి కుమారుడు ట్రంప్ జూనియర్ పిచోలా సరస్సు నడిబొడ్డున ఉన్న అద్భుతమైన లీలా ప్యాలెస్‌లో బస చేస్తారు. ఆయన భద్రత కోసం యూఎస్ సీక్రెట్ సర్వీస్‌కు చెందిన ఒక బృందం ఇప్పటికే ఉదయ్ పుర్‌కు చేరుకుంది. అలాగే రాబోయే రెండు రోజుల్లో డజన్ల కొద్దీ చార్టర్డ్ విమానాలు దబోక్ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఎయిర్ పోర్టులో భద్రతను పెంచారు. విమాన రాకపోకలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ట్రంప్ కుమారుడి రాక గురించి తమకు తెలిసిందని ఉదయ్‌పుర్ పోలీసు సూపరింటెండెంట్ యోగేశ్ గోయల్ తెలిపారు.మరోవైపు, ఉదయపుర్‌కు ఆనుకుని ఉన్న రణక్‌పుర్ కూడా ఒక హై ప్రొఫైల్ వివాహానికి ఆతిథ్యం ఇవ్వనుంది. నవంబర్ 22న సిక్కిం గవర్నర్ ఓం ప్రకాశ్ మాథుర్ మనవరాలు



వివాహం రణక్‌పుర్‌లోని హోటల్ లాల్‌బాగ్‌లో జరగనుంది. ఈ వేడుకకు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్, కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు హాజరవుతారు.దేవుతాని ఏకాదశి వచ్చిన తర్వాత ఉదయ్ పుర్‌లో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైంది. నవంబర్ 7, 8 తేదీల్లో సిటీ ప్యాలెస్, ఉదయ విలాస్‌లో రెండు రాజ వివాహాలు జరిగాయి. 2025 నవంబరు నుంచి 2026 ఫిబ్రవరి వరకు నగరంలో 575కి పైగా డెస్టినేషన్ వెడ్డింగ్‌లు జరగనున్నాయి. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలోపేతం చేస్తుంది.డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్ గా ఉదయ్‌పుర్‌రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్ డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అక్కడి విలాసవంతమైన భవంతులు, రాజసం ఉట్టిపడే కోటలు పెళ్లి వేడుకలకు వేదికలుగా మారుతున్నాయి. అక్కడి సంస్కృతి, ప్రకృతి అందాలు ఉదయ్‌పుర్ ఖ్యాతిని మరింత పెంచేశాయి. అందమైన సరస్సులు, ఉద్యానవనాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అందుకే డెస్టినేషన్ వెడ్డింగ్ అనగానే అందరికీ ఠక్కున గుర్తొచ్చే పేరు ఉదయ్‌పుర్. ప్రతి ఏడాది హాలీవుడ్, బాలీవుడ్, రాజకీయ రంగానికి చెందిన ఎక్కువ మంది ప్రముఖులు వివాహానికి ముందు ఫొటో షూట్‌లు, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం ఉదయ్‌పుర్‌ను ఎంచుకుంటున్నారు. కొన్నాళ్ల క్రితం బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పెళ్లి ఇక్కడే జరిగింది. అలాగే వ్యాపార దిగ్గజం ముకేశ్ అంబానీ కుమార్తె ఈషా అంబానీ వివాహానికి ఉదయ్‌పుర్ వేదికైంది. బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సోదరుడి పెళ్లిబాజాలు ఇక్కడే మోగాయి.నాగబాబు కుమార్తె పెళ్లి కూడా ఉదయ్ పుర్‌లోనే2004లో బాలీవుడ్ నటి రవీనా టాండన్ ఉదయ్ పుర్‌లోని జగ్‌మందిర్ ప్యాలెస్‌లో పెళ్లి చేసుకున్నారు. అప్పటి నుంచి అందరి దృష్టి ఉదయ్ పుర్‌పై పడింది. తర్వాత పలువురు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు ఇక్కడ వివాహాలు చేసుకున్నారు.

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

**ఢిల్లీ :** భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు. ప్రజాస్వామ్యం, దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు. ఎస్ఐఆర్‌పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## మహిళా ఉగ్రవాదుల దళంతో ఇండియాపై దాడికి జైషే ప్లాన్..

పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ భారత్‌పై మరోసారి విరుచుకుపడేందుకు సిద్ధమవుతోంది. దేశంలో మరో ఆత్మాహుతి (ఫిదాయీన్) దాడికి ప్రణాళికలు రచిస్తోందని, ఇందుకోసం ఒక ప్రత్యేక బృందాన్ని సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఉగ్రవాద కార్యకలాపాల కోసం జైషే సంస్థ డిజిటల్ మార్గాల్లో నిధులు సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దర్యాప్తులో ఈ సంచలన విషయాలు బయటపడ్డాయి. జైషే నాయకులు 'సదాపే' అనే పాకిస్థానీ యాప్‌తో పాటు ఇతర డిజిటల్ పద్ధతుల్లో విరాళాలు సేకరించాలని పిలుపునిచ్చినట్లు ఆధారాలు లభించాయి. అంతేకాదు, ఈసారి మహిళా ఉగ్రవాదులతో దాడి చేయించేందుకు కూడా కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. జైషే సంస్థకు ఇప్పటికే 'జమాత్ ఉల్-ముమినత్' పేరుతో ఒక మహిళా విభాగం ఉంది. దీనికి జైషే చీఫ్ మసూద్ అజార్ సోదరి సాదియా నేతృత్వం వహిస్తోంది. ఎర్రకోట పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీనా సయీద్ ('మేడమ్ సర్జన్') కూడా ఈ మహిళా విభాగానికి చెందిన సభ్యురాలే అని అధికారులు భావిస్తున్నారు.

ఉగ్రవాదులకు ఒక 'వింటర్ కిట్' అందించడానికి సుమారు 20,000 పాకిస్థానీ రూపాయలు (భారత కరెన్సీలో దాదాపు రూ. 6,400) విరాళంగా ఇవ్వాలని జైషే కోరుతోంది. ఈ కిట్‌లో బూట్లు, ఉన్ని సాక్సులు, టెంట్ వంటి వస్తువులు ఉంటాయి. ఇలా విరాళాలు ఇచ్చేవారిని కూడా 'జిహాదీ'లుగా పరిగణిస్తామని ప్రచారం చేస్తోంది. నవంబర్ 10న ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాది డాక్టర్ ఉమర్ మహమ్మద్, ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ తీసుకున్న వీడియో ఒకటి ఇటీవల బయటకు వచ్చింది.

## సౌదీ మృతుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలి: కవిత

**హైదరాబాద్ :** సౌదీ అరేబియాలో జరిగిన దురదృష్టకర ఘటనలో మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈరోజు పరామర్శించారు. హైదరాబాద్ జిర్రా నటరాజ్ నగర్‌లోని బాధితుల ఇళ్లకు వెళ్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.దఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, సౌదీ ఘటన అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధితుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబ సభ్యులు సౌదీ అరేబియాకు వెళ్లాల్సిన అవసరం ఉన్నందున, వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని వీలైనంత త్వరగా బాధితుల కుటుంబాలకు అందజేయాలని కవిత విజ్ఞప్తి చేశారు. బాధితులకు అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆమె అన్నారు.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత... బంగ్లాదేశ్ కీలక నిర్ణయం

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రిబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు

సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజ యం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

## ఐబొమ్మ రవికి మరో షాక్... పోలీసు కస్టడీకి అనుమతించిన కోర్టు

**హైదరాబాద్ :** ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో మరో ఎదురుదెబ్బ తగిలింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ పైరసీ కేసులో అరెస్ట్ అయిన అతడిని ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు రవిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, ఐదు రోజుల కస్టడీకి అనుమతినిచ్చారు. దీంతో పోలీసులు రవిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు.కొత్త సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను పైరసీ చేస్తూ చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడన్న ఆరోపణలతో ఇమంది రవిని గత శనివారం కూకట్‌పల్లిలో సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఏడేళ్లుగా ఐ బొమ్మతో పాటు బప్పం, ఐ విన్, ఐ రాధ టీవీ వంటి పేర్లతో పలు వెబ్‌సైట్లను నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# సకాలంలో బిల్లులు చెల్లించాలి



**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 19 :** సకాలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల బిల్లులు చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పురుపులక సంఘ మాజీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి కోరారు. బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో డి ఈ, హౌసింగ్ ఏఈ,పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యలన్నీ పరిష్కరించి లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అన్నారు. అధికారులు పెట్టే కొర్రీలతో ఇందిరమ్మ లబ్ధిదారులు భయభ్రాంతులకు గురై మధ్యలోనే కొంతమంది ఇండ్లు కట్టాలా వద్ద అని ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి సమస్యలు రాకుండా అధికారులు కృషి చేయాలని అన్నారు. పట్టణంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులు వెళ్లి పరిష్కరించి ఇండ్లు సక్రమంగా నిర్మించుకొని బిల్లులు ఇచ్చే విధంగా పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో లబ్ధిదారులు చరణ్ భాస్కర్, రేషపల్లి నవీన్, జనగం ప్రవీణ్, గాదం శ్యాంప్రసాద్, యాదవ్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి...

**- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి..**



**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 19 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని దీక్షకుంట్ల గ్రామంలో ఐకెపి సెంటర్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి తో పాటు నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆదేశాల మేరకు గ్రామ రైతుల సౌకర్యార్థం మండల పరస్పర సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులను కోరా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, మండల నాయకులు సాయి కృష్ణ, దీక్షకుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమారస్వామి, పులి నవీన్, కొయ్యడ రాంబాబు, యూత్ నాయకులు చీరకిరణ్, చీరా ఐలయ్య, దొరికిన రఘుపతి, దీక్షకుంట్ల సిఏ పోషల ఏకాంబరం, వ్యవసాయ శాఖ అధికారులు మహిళా సంఘం నాయకురాలు రైతులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి.

**- మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలిఅక్షరం / నెక్కొండ మండలంనవంబర్ 19 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గ్రామ లక్ష్మి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, కార్యక్రమంలో ఏపీఎం కిరణ్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,నెక్కొండ పట్టణ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మామిళ్ళ మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ మాజీ సర్పంచ్ ఎర్ర సాంబయ్య, నాయకులు తంశెట్టి సాంబయ్య, దొమ్మటి సుధాకర్,ఎర్ర విజేందర్,పోకల ముత్తయ్య,వడ్డే సురేష్, దాసరి సంపత్, రామలక్ష్మి మహిళా సంఘం అధ్యక్షురాలు రాళ్ల బండి వాణి,కార్యదర్శి సింగిరెడ్డి కోమల తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక వాసుకి కొడంగల్ వ్యవసాయ కళాశాలలో సీటు.



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19 :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో , బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం కోసం నిర్వహించిన కౌన్సిలింగ్ లో రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన గుండాల రమేష్, లక్ష్మీల కుమారుడు గుండాల మణిదీప్ వికారాబాద్ జిల్లా కొడంగల్ వ్యవసాయ కళాశాలలో సీటును సాధించాడు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కొడంగల్ వ్యవసాయ కళాశాలను 30 సీట్లతో ఈ సంవత్సరమే ప్రారంభించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరిగిన కౌన్సిలింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య చేతుల మీదుగా గుండాల మణిదీప్ వ్యవసాయ కళాశాల ప్రవేశపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్దాస్ జానయ్య మణిదీపను అభినందించారు. బాగా కష్టపడి చదువుతూ నిరంతర సాధనతో విజయాన్ని సాధించి విశ్వవిద్యాలయానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మణిదీప్ వైస్ కౌన్సిలర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**




**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 19 :** బ్యాంకర్లు, జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లా లక్ష్యాలను సాధించాలని,రుణాల పంపిణీలో నిర్దేశిత పూర్తి స్థాయిలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా సమీక్షించారు.జిల్లాలో ఇప్పటివరకు క్రాఫ్ లోన్స్ 43,91శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 57.96శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 47.99 శాతం లక్ష్యాలను పీఎం స్వనిది 99.53 శాతం పూర్తి చేశారన్నారు.పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని,సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు.వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. కూరగాయలు పంటల (హార్టికల్చర్) విభాగం కు చెందిన రుణాలను త్వరగా రైతులకు అందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ డిబోజిత్ బారువ, డీఆర్డీఓ మధుసూదన రాజు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కె .యాదగిరి,నాబార్డు ఏజీఎం చైతన్య రవి,డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియాన్న, మెప్మా పీడీ విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, యుబీఐ డీజీఎం కమలాకర్, డిసీసీబి బి.కృష్ణమోహన్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ షరీఫ్,వేణు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# పుస్తకాల పఠనం రుగ్మతలన్నింటికీ పరిష్కారం



**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 19 :** పుస్తక పఠనంతోనే రుగ్మతలను పరిష్కరించవచ్చునని జిల్లా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు బి అజయ్ సారథి రెడ్డి సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం హై స్కూల్, కాలేజ్ స్థాయి విద్యార్థినిలకు " రంగోళి" పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పుస్తకాలు రాజ్యమేలినప్పుడే ,నేటి సమాజంలోని రుగ్మతలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాడు స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను ఉత్తేజపరిచినవి గ్రంథాలయలే , ఆనాడు గ్రంథాలయాలలోని పుస్తకాలు ,పత్రికలు ప్రజలకు స్వతంత్ర భావన, సమానత్వం, గురించి తెలిపి వారిలో చైతన్యం కలిగించాయి .పౌర గ్రంథాలయాలు సామాజిక , సంస్థలు అనే నానుడికి అనుగుణంగా సమాజానికి సమాచార సేవలు అందిస్తున్నాయి. పేద అట్టడుగు వర్గాల్లో, పేదరిక నిర్మూలనకు, జీవితకాల అభ్యాసం కొరకు పాటు పడుతున్నాయి , ప్రజలు చైతన్యవంతంగా ఉండాలంటే గ్రంథాలయాల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అన్నారు .ఏ దేశంలోనైనా ఏ ప్రాంతంలోనైనా గ్రంథాలయాలు అచ్చటి ప్రజల ఔన్నత్యానకి ప్రతీకలు. అంతేకాదు గ్రంథాలయాలను ఆలంబనంగా చేసుకొని ఎందరో నిరుద్యోగ యువత విజ్ఞానాన్ని పెంచుకొని ఉన్నంత శిఖరాలు చేరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ,జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బి భూలక్ష్మి , బి యాదమ్మ, రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, సీనియర్ గ్రంథాలయ పాఠకులు గాదేం శ్యామ్ ప్రసాద్, అబ్బగాని భాస్కర్, పెరుగు కుమార్, వి రవి, సిహెచ్ వెంకన్న, అనిల్ జంపాల నారాయణ ,శారద, చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి, గార రవిచంద్రబోస్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి..

**- మండల అధ్యక్షులు బక్కి అశోక్.**

**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 19..** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉక్కు మహిళ భారత దేశ తొలి ప్రధాని ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని స్థానిక ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు తెలియజేసిన టిపిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమచెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు సాయికృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మ రెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కెవి సుబ్బారెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,బొమ్మరపోయిన రమేష్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడిపత్రి నాగేంద్రమ్మ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము యూత్



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్ర బోయిన శ్రీకాంత్ కక్కెర్ల నాగయ్య బానోత్ శ్రీకాంత్ సముద్రాల కనకయ్య మిట్టు మహమ్మద్ ఆఫ్జల్ మూసిన సారయ్య వనం ఏకాంతం మోటం కిట్టు దూదిమెట్ల రాజమౌళి రావుల రాజు లావుడే రమేష్ బొల్లబోయిన సురేష్ ఇటికాల సంజీవ బండి ఐలయ్య పెద్దకాసు మల్లయ్య బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా మెన్స్ డే.



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19 :** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఇంటర్నేషనల్ మెన్స్ డే వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులను ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, ఉపాధ్యాయులు రషీద్, శ్రీనివాస్, సత్తయ్య, మల్లేష్, ఆలీం, ప్రవీణ్, పునందాస్, వినోద, లక్ష్మీదేవీ, మహాలక్ష్మి, కరుణ, మమత, లావణ్య, ఫారియా, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, ఉమారాణి, చైతన్య, సంధ్య, బి మమత, శైలజ, అనూష, శ్వేత, పి. లావణ్య, రేణుక, కళ్యాణి, సరిత తదితరులు పాల్గొన్నారు

## రమేష్ తండ్రి మృతి పట్ల పరామర్శ



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19 :** రామన్నపేట(మం) కొమ్మాయిగూడెంకు చెందిన రిపోర్టర్ వీరమల్ల రమేష్ గౌడ్ తండ్రి రామలింగయ్య గౌడ్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు డా.ఎన్.అశోక్, బీఎస్పీ మండల అధ్యక్షుడు నకిరేకంటి నరేష్ పరామర్శించారు. ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వారితో పాటు ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జినుక గోవర్ధన్, రిపోర్టర్ తలారి గణేష్ ఉన్నారు.

## అక్కెనపల్లి నగేష్‌ను సన్మానించిన స్నేహితులు

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19 :** ఇటీవల రామన్నపేట మండల కేంద్రంలో కోమ్మాయిగూడెం రోడ్డు సినిమా టాకీస్ ఎదురుగా రితిక క్లినిక్ డయాగ్నిక్ సెంటర్ చిన్ననాటి మిత్రుడు అక్కేనపల్లి నగేష్ ఏర్పాటు చేశారు, వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వైద్యరంగంలో 20 సంవత్సరాల అనుభవం కలిగిన డా. కె అరుణాదేవి ఎండి డిజీవో గర్భిణీ స్త్రీ ల ప్రత్యేక వైద్య నిపుణురాలు వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎర్ర నరేష్, నోముల యాదగిరి, చిప్పాలపల్లి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.








## నల్ల. భాషయ్య మృతి చాలా బాధాకరం గర్దాసు విక్రమ్ టిఆర్ఎస్

**గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రపాలనగరం**

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19:** రామన్నపేట మండలం ఇంద్ర పాలనగరం గ్రామానికి చెందిన నల్ల బాషయ్య గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలు హార్దిక సహాయం అందించిన ఇంద్రపాలనగరం యువ నాయకులు గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో రాస వెంకటేశం శివగళ్ళ మల్లయ్య మంటి లింగస్వామి రవ్వ నరసింహ సింగన బోయిన సత్యనారాయణ గొల్లపల్లి యాదయ్య కొంగరి నరసింహ కాటపల్లి మహేష్ మంటి బిక్షమయ్య పుట్టల సాయి మేడి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

## మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి.



**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 19 :** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన మిట్టపల్లి సాయిలు అనారోగ్యం తో మరణించగా వారి పార్థివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి గటించిన, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,రామాలయం కమిటీ డైరెక్టర్ లు గుంటుపల్లి ప్రభాకర్ రావు రాపాక అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి పెరలా ఉపేందర్ తదితరులు పార్థివాదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భక్తి పారవశ్యం: నైనాల గ్రామం శబరిమల క్షేత్రమైంది!

## అయ్యప్ప మహా పడిపూజ

- శరణుమయమైన నైనాల: అయ్యప్ప నామస్మరణతో పవిత్ర శబరిమల వాతావరణం, ఆధ్యాత్మిక తరంగాలతో ఉప్పొంగిన గ్రామం!

- ఆకుల పెద్దగొల్ల వెంకన్న-స్వప్న దంపతుల ఆధ్వర్యంలో మహా పడిపూజ: 18 కలుషాల అభిషేకాలతో భక్తుల హృదయాలు భక్తిరసంతో నిండిపోయాయి!

- వైదిక పద్ధతిలో మహా పడిపూజ: గురుస్వాముల నేతృత్వంలో జలాభిషేకం, పూలాభిషేకం, కనకాభిషేకం... అద్భుతమైన ఆచారవిధానాల ప్రదర్శన!

- హర్షవర్ధన్ బృందం, కృపాకర్ రాజు గానంతో దద్దరిల్లిన ప్రాంగణం: స్వాములు, భక్తులు, నాయకుల భారీ రద్దీతో మహా అన్నదాన మహోత్సవం



తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 19 : నెల్లికుదురు మండల కేంద్రంలోని నైనాల గ్రామం పూర్తిగా శరణు ఘోషలతో మేల్కొంది. అయ్యప్ప నామస్మరణతో గాలి కూడా పులకరించినట్టు అనిపించేలా ప్రాంగణమంతా భక్తిజలధి అలలలా ప్రతిధ్వనిస్తూ, గ్రామం మొత్తం శబరిమల తరహా పవిత్ర వాతావరణాన్ని తలపించింది. ఆకుల పెద్దగొల్ల వెంకన్న, స్వప్న దంపతులు, కన్నె స్వాములు వేణు, భరత్ కుటుంబ సభ్యుల సారథ్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించబడింది.

**18 కలుషాల మహా పడిపూజ:**
ఈ మహా పడిపూజలో గురుస్వాములు కపిలవాయి కృష్ణమూర్తి, వారి కుమారులు రాంబాబు శర్మ, నరసింహమూర్తుల నేతృత్వంలో 18 కలుషాల పూజను వైదిక పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జలాభిషేకం, పూలాభిషేకం, కనకాభిషేకం వంటి అద్భుతమైన ఆచారవిధానాలు భక్తుల హృదయాలను భక్తిరసంతో నింపాయి.

**భక్తి గీతాలు, భారీ రద్దీ:**
వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం నుంచి విచ్చేసిన హర్షవర్ధన్ గురుస్వామి బృందం మరియు తొర్రూర్ ప్రాంత గాయకుడు కృపాకర్ రాజు ఆలపించిన అయ్యప్ప భక్తి గేయాలు ప్రాంగణాన్ని దద్దరిల్లించాయి. హాజరైన స్వాములు, భక్తులు అయ్యప్ప నామస్మరణలో తరిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. "అందరివాడిగా" పేరుతెచ్చుకున్న పెద్దగొల్ల వెంకన్న నిర్వహించిన ఈ మహోత్సవానికి నాయకులు, స్వాములు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని తిరుగులేని ఆధ్యాత్మిక మహోత్సవంగా మార్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన మహోత్సవం కూడా అద్భుతంగా కొనసాగింది. నైనాల గ్రామం మొత్తం ఆధ్యాత్మిక తరంగాల్లా ఉప్పొంగిపోయి, భక్తి వైభవంతో కూడిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతమైంది.

## మండల వ్యాప్తంగా కొనసాగుతున్న అయ్యప్ప పూజా కార్యక్రమాలు



తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19: రామన్నపేట మండలం దుబ్బాక గ్రామంలో జడల శాంతి అయ్యప్ప మాల ధరించి తన ఇంట్లో తోటి అయ్యప్ప స్వాములతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## బాషయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి



తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19: రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నల్ల బాసయ్య మృతి చెందగా ఎమ్మార్పీఎస్ నాయకులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల. చిరంజీవి సీనియర్ రాష్ట్ర నాయకులు వీరపాక మల్లయ్య మాదిగ నోముల ప్రవీణ్ చిప్పలపల్లి స్వామి చిప్పలపల్లి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు కిరాణా సామాగ్రి



## అందచేత

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలో బుధవారం రోజున హనుమాన్ గుడి దగ్గర అరూర్ గ్రామంలోనీ అయ్యప్ప స్వాములకు(రూ. 10.270) 20 రోజులకు సరిపడా కిరాణా సామాగ్రిని ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు మరియు తుమ్మల నరసయ్య సేవాసమితి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య యాదవ్ ఇప్పియ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు మరియు పిట్టల సుధాకర్,ఉడుత రామకోటి,పిట్టల శివ,కసర బోయిన మహేష్, అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు.

### సిపిఐ శతాబ్ధీ ఉత్సవాల సందర్భంగా బస్సు జాత

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19: సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చేపట్టిన బస్సు జాత చౌటుప్పల్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి బృందానికి స్వాగతం పలికి సంఘీభావాన్ని తెలిపిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.సిపిఐ బస్సు జాత ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో ఖమ్మంకు బయలుదేరింది.ఈ సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగిన సభలో వెన్ రెడ్డి రాజు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ అధ్యక్షుడు పల్లె శేఖర్ రెడ్డి మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేదలకు న్యాయం - పారదర్శకంగా పంపిణీ అయిన ఇందిరమ్మ 2BHK ఇళ్లు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా 408 మంది లబ్ధిదారులకు పత్రాల పంపిణీ

- అసంపూర్తిగా ఉన్న 1800 ఇళ్లను రూ.170 కోట్లతో పూర్తి చేయనున్న ప్రభుత్వం



తొలి అక్షరం (నవంబర్20) భూపాలపల్లి : అర్హులైన నిరుపేదలకు పూర్తి పారదర్శకతతో ఇందిరమ్మ రెండు పడకల గదుల ఇళ్లను అందించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్‌లో భాస్కరగడ్డ వద్ద నిర్మించిన 416 రెండుపడకల ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డ్రా పద్ధతిలో నిర్వహించారు.అనంతరం ఎంపికైన 408 మందికి ఎమ్మెల్యే పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏ ఒత్తిడులు, అడ్డంకులు వచ్చినా ఇల్లు లేని నిరుపేదలకు గృహం ఇవ్వాలన్న సంకల్పంతో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిపాం అని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో నిర్మాణం ప్రారంభించి మధ్యలో ఆగిపోయిన 1800 ఇళ్లను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అనుమతితో రూ.170 కోట్ల నిధులు సమకూర్చారని తెలిపారు. అవసరమైతే డీఎంఎఫ్టీ నిధులను కూడా వినియోగిస్తామని చెప్పారు.పట్టాల పంపిణీ ప్రక్రియలో 408 మందిలో 390 మంది హాజరయ్యారని, 13 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరిని అనర్హులుగా గుర్తించగా, ముగ్గురు లబ్ధిదారులు మరణించారని వివరించారు.ఇళ్ల నిర్మాణం పూర్తయ్యి సంవత్సరాలు గడుస్తున్నందున అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సదుపాయాలు, నీటి సరఫరా,ఇతర ప్రాథమిక పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- ప్రభుత్వం లక్ష్యం- రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ

తొలి అక్షరం(నవంబర్20) భూపాలపల్లి: మండలంలోని రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ అసలు లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. బుధవారం ఉదయం కొంపల్లి, గుడాడ్ పల్లి, నేరేడుపల్లి, గొర్లవీడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన ధాన్యపు ప్రతి గింజను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుంది. రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరను ఖచ్చితంగా అందిస్తాం అని అన్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే, అవసరమైన సాయాన్ని అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.అటు తర్వాత గొర్లవీడు గ్రామంలో నిర్మించిన నూతన కమ్యూనిటీ టాయిలెట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజా ఉపయోగానికి వీలుగా శుభ్రత, సౌకర్యాల పరంగా గ్రామాల్లో మరింత అభివృద్ధి చర్యలకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,రైతులు,వ్యవసాయశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు విశేషంగా పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19: పేదల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సంక్షోభాలను సవాళ్లుగా స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళ,దివంగత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల -వెంకటేశ్వర్లు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి,పిఎసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజామాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,మండల మహిళా అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, పిఎసీఎస్ డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి,ఎగ్గిరి యాదగిరి,బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టేకోల హనుమంతు,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుండెగాని ఐలయ్య,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి యాస మురళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోస్న కిష్టయ్య,దేవరకొండ శ్రీనివాస్, పరకాల అంజయ్య,జన్నాయికోడె యుగంధర్,రంగ శేఖర్,రంగ స్వామి,నాతి స్వామి, దొంతరబోయిన భాస్కర్,ఉగ్గె నరేష్,తవిటి రాములు,తవిటి హరినాధం,పాశం అనంతరెడ్డి, మోలుగు ఉపేందర్,ఎలిమినేటి మురళి,దబ్బేటి రాములు,బోడ శ్రీను,వరికుప్పల కిష్టయ్య,తవిటి వెంకటేష్,బూడిద శేఖర్,గట్టు శేఖర్,కొండపల్లి సాంబ,రాచమల్ల ప్రసాద్,ఎలిమినేటి రాజు,లోడి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామంలో బుధవారం రోజున మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసు దేవా రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి,కొండమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పంజలా ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడం రాజేష్ బాబు,రంగ గోపాల్ గౌడ్,వాకిట్ చంద్రశేఖర్ రెడ్డి,రాము,శేషు, హనుమంతరావు,సామల ప్రవీణ్ రెడ్డి,వెంకటేష్,నాగరాజు,మధు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరిగే శ్రీధర్,సోమశివకుమార్, దేశం విజయ్ గౌడ్,సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ గోదాస్ పృథ్వీరాజ్ బొడ్డు సాలయ్య సురేందర్ రావు వనం చంద్రశేఖర్ గుత్తా నర్సిరెడ్డి మొహమ్మద్ నాసర్ జెల్లా వెంకటేశం రాయిని రమేష్ కొత్తపల్లి అబ్రహం కుమార్ కోట సుధాకర్ మొహమ్మద్ అక్రమ్ మోటి రమేష్ కేశవదాసు వెంకటేశం మహమ్మద్ మన్సూర్ అలీ బొడ్డు శంకరయ్య గురుకుశివ మహమ్మద్ రిజ్వాన్ పున్న అమరేందర్ మొహమ్మద్ జానీ మేడి శంకరయ్య ఎర్ర నరసింహ బుర్రి ఉపేందర్ మొహమ్మద్ అజార్ లవణం సాయి పల్లపు రవి డేవిడ్ శేఖర్ గొరిగే జంగయ్య ఎండి గౌస్ ఏరియా హాస్పిటల్ డాక్టర్లు వీరన్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 19 : నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని కమల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించినటువంటి ఏర్పుల తాజేశ్వర్-మరియమ్మ మనవరాలు రుద్ర శ్రీ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రలి నాయకులు మాచర్ల సైదులు , సోషల్ వర్కర్ వంటేపాక అంబేద్కర్, వంటెపాక సుందర్, మండల క్రిష్ణ, గంగాధర్ శ్రీను, ఏర్పుల గంగాధర్, మహేష్, నాగరాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పోరాడిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి ఎమ్మెల్యే గండ్ర నివాళి

- భూపాలపల్లిలో ఘనంగా జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- బ్యాంకుల జాతీయీకరణ, ఇందిరమ్మ ఇళ్లు పేదల కోసం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలు

తొలి అక్షరం(నవంబర్20) భూపాలపల్లి: దేశ సమైక్యత,పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఉక్కు మహిళ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీని స్మరించుకోవడం దేశ బాధ్యత అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ఆమె జయంతి సందర్భంగా భూపాలపల్లిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం,ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశంలో పేదలకు గృహాలు,విద్య, ఆరోగ్యం,బ్యాంకు సేవలు అందేలా చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. బ్యాంకుల జాతీయీకరణ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆమె దూరదృష్టికి నిదర్శనం అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆమె ఆశయాలను కొనసాగిస్తూ నిరుపేదలకు ఉచిత గృహాలు,రవాణా,విద్యుత్ వంటి పథకాలతో అండగా నిలుస్తోందని చెప్పారు.ఇందిరాగాంధీ త్యాగాలను,సేవలను గుర్తుంచుకుంటూ ప్రజా సేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశేష సేవలకుగాను వయోధికుల విభాగం నుండి జిల్లా కలెక్టర్ చే సన్మానం అందుకున్న ప్రతికంఠం పూర్ణచందర్ రాజు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో బుధవారం రోజున ఆత్మకూరు (ఎం)మండల మాజీ జెడ్పిటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజును సీనియర్ సిటిజన్స్ కు జిల్లాలో విశేష సేవలు అందించినందుకు తెలంగాణ ప్రభుత్వ వయోధికుల విభాగం నుండి జిల్లా కలెక్టర్ సన్మానించడం జరిగింది.వీరు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులుగా,జిల్లా అధ్యక్షులుగా సేవలు చేసారు.ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.వీరు ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ సర్పంచ్గా, జెడ్పిటీసీగా,సింగిల్ విండో చైర్మన్గా సేవలందించారు.ఆత్మకూరు(ఎం) మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్గా కొనసాగుతున్నారు.టగ్ ఆఫ్ వార్,త్రో బాల్ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, డిడబ్ల్యుఓ,ఇతర అధికారులు, ఆత్మకూరు(ఎం)టాస్కా అధ్యక్షులు యాస పద్మారెడ్డి,జెట్ట యాదగిరి,పర్కాల నర్సయ్య, మాద నర్సయ్య, సుల్తాన్ పురుషోత్తం,మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఆలేరులో ఘనంగా ఇందిగాంధీ జయంతి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరిపారు.ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి కాంగ్రెస్ నాయకులు నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని శాయిగూడెం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు బొడ్డు సిద్దులు,కరుణాకర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని పట్టణ అధ్యక్షులు ఎజాజ్,మండల అధ్యక్షులు వెంకటేశ్వర రాజులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ ,ఆలేరు మండల మాజీ ఎంపిపి గందమల్ల అశోక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర రాజు,పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్,నాయకులు మురళి, డాక్టర్ రాములు,తుంగ కుమార్, మోతే తిరుపతి,లోకేష్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలి



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 19** 21న తొర్రూర్ మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10 గంటలకు నిర్వహించే మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు రాయిపెల్లి యాకయ్యలు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం అయిందని,ఆ టెస్టులో ప్రథమ స్థానంలో నిలిచిన 8,9,10 తరగతుల నుండి ఒక్కొక్కరిని ఎంచుకొని ముగ్గురిని గ్రూప్ గా మండల స్థాయికి పంపించాలని ఆయా పాఠశాల హెచ్ఎం ను కోరారు.విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని అన్నారు. మండల స్థాయి పోటీల నిర్వహణకు కృషి చేస్తున్న తొర్రూరు పాఠశాల హెచ్ఎం జెల్లా లక్ష్మినారాయణ,ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండం వసుంధర్, ముఖ్య సలహాదారులు తండా ప్రభాకర్,దాసరి చంద్రమౌళి, చెకుముకి కన్వీనర్ పులి ముత్తిలింగం, జెవివి బాధ్యులు జ్యోతి,రేణుక,వందన,లింగమూర్తి,శ్రీధర్ రెడ్డి,పూర్ణచందర్,బ్రహ్మానంద రెడ్డి,చిరగాని రమేష్, ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు అండగా నిలుస్తాం

### -టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 19** పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కుటుంబాలను అన్ని విధాలుగా అండగా నిలుస్తామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని నాంచారి మాడూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్ తల్లి ఇమ్మడి భారతమ్మ ఇటీవల మృతి చెందారు.బుధవారం10వ రోజు కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం భారతమ్మ చేసిన సేవలు మరువలేనివన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.ఆమె వెంట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,నాయకులు మిత్తింటి హరీష్, వాంకుడోత్ లాక్యానాయక్, ఉపేంద్ర,వివిధ గ్రామాల అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి,దేవేందర్ రాజు, మోకాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని భూమిలేని నిరుపేదలకు పంచాలి

### బిఆర్ఎస్ నాయకులు మంగ శ్రీనివాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,నవంబరు 19:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు మంగ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 58 సర్వే నెంబర్ భూమిని గత ప్రభుత్వం 10 సంవత్సరాల క్రితం ఆధీనంలోకి తీసుకున్నది.ఆధీనంలోకి తీసుకున్న ప్రభుత్వ భూమిని అధికారులు పరిశీలించి గ్రామంలో భూమి లేని నిరుపేదలకు పంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో తొలి మహిళ భారతరత్న, భారతదేశ మాజీప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంతపురి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.దేశానికి చేసిన సేవలను గుర్తుకుచేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ పిల్లలకు వృద్ధులకు గ్రామాలలో ఉన్న ప్రజలకు జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేయడంజరిగింది.ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్,గ్రామసీనియర్ నాయకులు కస్తూరి కిష్టయ్య,పశువుల సంతోష్ రెడ్డి,పల్లె రాజాలు, గుమ్మడి సోమయ్య,పల్లె రాజయ్య గౌడ్,ఐలి శ్రీనివాస్, నువ్వుల శ్రీనివాస్,నువ్వుల రమేష్,ఐలి అంజయ్య గౌడ్,కళ్లెం రామ్ నర్సయ్య గౌడ్, బొల్లం నరసన్న,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పందుల దాడిలో వరి పంటను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి

### పందుల దాడిలో వరి పంటను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి బహిరంగ ప్రదేశాలలో పందుల పెంపకం దారులపై చర్యలు తీసుకోవాలనీ తహసీల్దార్ కి వినతి పత్రం సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్,సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాటమయ్యబస్తీ ప్రాంతంలో పందుల దాడిలో వరి పొలం నష్టపోయిన ప్రాంతాన్ని సిపిఎం నాయకులు బుధవారం రోజున వరి పంటలు పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్ మోరిగాడి రమేష్ లు మాట్లాడుతూ పట్టణంలోని కాటమయ్యబస్తీలో చిన్నం రాములు తనకున్న రెండు ఎకరాల భూమిలో ఒక ఎకరం చేతికి వచ్చిన వరి పంటను గత రెండు రోజుల్లో పందులు నామరూపాలు లేకుండా తినేశాయని కనీసం వడ్ల గింజ సైతం పొలంలో కనిపించని పరిస్థితి ఉందని చిన్నం సాయిలు తన ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరు పెట్టినట్లుగా వారు తెలిపారు.వరి పక్కనే ఉన్న పత్తి పంటను సైతం పందులు నాశనం చేశాయని చిన్నం రాములు పొలంతో పాటు మోరిగాడి శ్రీను,జలంధర్, వల్లపురెడ్డి సాయిరెడ్డి,మోరిగాడి బాలయ్య,ఘనగాని మల్లేష్, రాజబోయిన జలంధర్ లకు సంబంధించిన దాదాపు పది ఎకరాల వరి పంటను పందులు నాశనం చేసినట్టు వారు తెలిపారు.రైతులకు జరిగిన అన్యాయాన్ని స్థానిక తహసిల్దార్ ఆంజనేయులుకి విన్నవించి వరి పొలంలో పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.రైతులు ఆరుగాలం కష్టపడి అనేక విధి వైపరీత్యాలకు తట్టుకొని పంట చేతికి వచ్చిన సమయంలో నష్టపోవడం రైతులు తీవ్ర ఆవేదన గురవుతున్నారని పందుల సమస్యను పరిష్కరించాలని పందులు యజమానులను పిలిచి వారిని బహిరంగ ప్రదేశంలో పందుల పెంపకంపై నివారించాలని గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు నిమ్మకు నినెత్తినట్లు ఉండడం వల్ల రైతులు ఈరోజు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పంట నష్టపోయిన పొలాలను పరిశీలన చేసి రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని లేనియెడల బహిరంగ ప్రదేశంలో పందులను పెంచుతున్న వ్యక్తుల నుండి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు మొరిగాడి మహేష్ మరిగాడి బాలయ్య కావడీ రామచంద్రయ్య మరిగాడి అంజయ్య జలంధర్ రామచంద్రయ్య మధు అంజయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 19**కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.ప్రధానమంత్రిగా దేశంలో గరీబీ హటావో అనే నినాదంతో దేశంలో ఉన్న ఇల్లు లేని పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన ఐరన్ లేడీ ఇందిరా గాంధీ అని కొనియాడారు.ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య,సీనియర్ నాయకులు చాపల బాపురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, నాయకులు భూసాని రాము,నర్కూటి గజానంద్,వెంకట్ రెడ్డి,దేవేందర్ రాజు, సహదేవ్,తోట అశోక్, మహేష్ యాదవ్, పరుశురాములు, గిరిధర్, అన్వేష్,బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పోరాడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీకి ఎమ్మెల్యే గండ్ర నివాళి

### భూపాలపల్లిలో ఘనంగా జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బ్యాంకుల జాతీయీకరణ, ఇందిరమ్మ ఇళ్లు పేదల కోసం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలు



**తొలి అక్షరం(నవంబర్20)భూపాలపల్లి:** దేశ సమైక్యత,పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఉక్కు మహిళ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీని స్మరించుకోవడం దేశ బాధ్యత అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ఆమె జయంతి సందర్భంగా భూపాలపల్లిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం,ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశంలో పేదలకు గృహాలు,విద్య, ఆరోగ్యం,బ్యాంకు సేవలు అందేలా చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. బ్యాంకుల జాతీయీకరణ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆమె దూరదృష్టికి నిదర్శనం అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆమె ఆశయాలను కొనసాగిస్తూ నిరుపేదలకు ఉచిత గృహాలు,రవాణా,విద్యుత్ వంటి పథకాలతో అండగా నిలుస్తోందనిచెప్పారు.ఇందిరాగాంధీ త్యాగాలను,సేవలను గుర్తుంచుకుంటూ ప్రజా సేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భూపాలపల్లిలో జాతీయ ఏకత్వ పాదయాత్ర

### యువతలో ఏకతా స్ఫూర్తి, దేశాభిమానం వెల్లివిరిసేలా కార్యక్రమం- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ




తొలి అక్షరం( నవంబర్20) భూపాలపల్లి:దేశ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని భూపాలపల్లిలో జాతీయ ఏకత్వ పాదయాత్ర' విశేషంగా నిర్వహించారు.బుధవారం ఉదయం అంబేద్కర్ స్టేడియం వద్ద నుంచి జయశంకర్ సెంటర్ వరకు మెరా యువ భారత్ పోర్టల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ%ౌ% సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఏకత్వానికి మూలస్తంభమని,ఆయన చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశభక్తి,నిస్వార్థ సేవ,సమగ్రత వంటి విలువలను యువత జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వం,సంకల్పబలం వల్లే దేశం ఒకే తాటిపై నడిచిందని,ఆయనకు భారతీయులు ఎప్పటికీ ఋణపడి ఉంటారని గుర్తుచేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... జాతీయ యువశక్తి బలంగా ఉండాలని,దేశ సమగ్రతను కాపాడటం యువత బాధ్యత అని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మన అందరికీ మార్గదర్శకమని, ఆయన త్యాగాలు తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,విద్యార్థులు,యువజన సంఘాలు, మహిళా ప్రతినిధులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.దేశభక్తి నినాదాలతో సాగిన ఈ ఏకత్వ పాదయాత్ర భూపాలపల్లి వీధుల్లో జాతీయ స్ఫూర్తిని పండించింది.

# రాజీవ్ గాంధీ నగర్ 'అక్రమ అంతస్తుల రాజ్యం' బహిర్గతం

# 6-7 అంతస్తుల భవనాలపై దళారుల దౌర్జన్యం,

**అధికారుల బదిలీలతో బెదిరింపుల రాజకీయాలు!**

**రాజీవ్ గాంధీ నగర్‌లో ఐదు అంతస్తులకే అనుమతులు కానీ 7 అంతస్తుల వరకు ఎత్తేస్తున్న అక్రమ నిర్మాణాలు**

**చర్యలకు దిగితే బదిలీ చేస్తామన్న బెదిరింపులతో పట్టణ ప్రణాళికాధికారులపై దళారుల ఒత్తిడి**

**వరుస బదిలీల వెనుక దళారుల ప్రభావం ఉందా?**

**రాష్ట్ర ప్రభుత్వం జోక్యం కోరుతున్న స్థానికులు**



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 19** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం:నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెచ్చరిల్లుతున్నాయి. ముఖ్యంగా రాజీవ్ గాంధీ నగర్ రోడ్ నెం. 13లో ఐదు అంతస్తులకు మాత్రమే అనుమతులు పొందిన భవనాలను ఆరు, ఏడు అంతస్తుల వరకు విస్తరింపజేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ నిబంధనలను పక్కనపెట్టి, వేగంగా జరుగుతున్న ఈ పనులు ప్రజల్లో తీవ్ర ఆందోళన రేపుతున్నాయి.

ఈ అక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు చేసిన పట్టణ ప్రణాళికాధికారులకు దళారుల నుంచి నేరుగా బెదిరింపులు వస్తున్నాయని సమాచారం. "చర్యలు తీస్తే వెంటనే బదిలీ చేయిస్తాం" అంటూ ప్రభావశాలి దళారులు అధికారులను భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో కొన్ని కీలక అధికారులు ఇలాంటి ఒత్తిడికి గురై బదిలీ అయ్యారని కూడా ప్రాంతీయ ప్రజలు చెబుతున్నారు.

ఇదిలా ఉండగా, నిజాంపేట పరిధిలో ప్రాథమిక పట్టణ ప్రణాళికాధికారుల కొరత కూడా పరిస్థితిని మరింత క్లిష్టంగా చేస్తోంది. అవసరమైన సిబ్బంది లేకపోవడం, ఉన్న అధికారులపై దళారుల ఒత్తిడి కలిసి అక్రమ నిర్మాణాలకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో స్థానికులు భారీ ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా నిర్మిస్తున్న 6%-%7 అంతస్తుల భవనాలపై వెంటనే నోటీసులు జారీ చేసి, నిర్మాణాలను నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అలాగే, తరచూ బదిలీ అవుతున్న కీలక అధికారుల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇచ్చి, దళారుల ఒత్తిడిని అరికట్టే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పట్టణ ప్రణాళికపై దళారులు ప్రభావం చూపే పరిస్థితి కొనసాగితే, నిజాంపేటలో భవిష్యత్తులో ఏ నిర్మాణానికైనా భద్రత, నిబంధనలు అనే అంశాలు ప్రశ్నార్థకమవుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తేనే అక్రమ అంతస్తుల విస్తరణకు బ్రేక్ పడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కాలువ మరమ్మతుల పనుల కోసం భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 19:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామ చెరువు నుండి కాచారం గ్రామ చెరువుకు వెళ్లే కాల్వ మరమ్మతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ చేశారు.కాలువ మరమ్మతులు చేయడం ద్వారా కాచారం చెరువు తొందరగా నిండి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అందుకుగాను ఈ కాలువ మరమ్మతులు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

## కాజీపేట లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా, దేశానికి ఉక్కు మహిళగా పేరొందిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జక్కుల రవీందర్ యాదవ్ ఘన నివాళులు అర్పించారు.ఇందిరా గాంధీ సేవలను స్మరించుకుంటూ ఇందిరా గాంధీ (19 నవంబర్ 1917 %-% 31 అక్టోబర్ 1984)

భారత దేశ చరిత్రలో మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి.,1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు,1980లో నాలుగోసారి ప్రధానిగా సేవలు.,భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె.నెహ్రూ మొదటి ప్రధానమంత్రి పదవీకాలంలో,ఆమె జీతం లేకుండా ప్రధానమంత్రికి కార్యదర్శిగా సేవలు అందించారు.ఆమె జ్ఞాపకార్థం, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా దేశాన్ని నడిపించిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీక. దేశ ప్రయోజనం కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు. సాధారణ ప్రజల జీవితం మెరుగుపడాలి అనే సంకల్పంతో పనిచేసిన ప్రధాని. దేశాన్ని ఒక దిశలో నడిపించడానికి అవసరమైన నిబద్ధత, స్పష్టత, క్రమశిక్షణ ఆమె దగ్గర ఉండేవి.ఇందిరా గాంధీ చూపిన ధైర్యం, నిర్ణయ సామర్థ్యం మనకు మార్గదర్శకం ఆమెకు ప్రజల తరఫున ఘన నివాళులు అర్పిస్తున్నాను.ఎన్నో నూతన సంస్కరణలు తీసుకు వచ్చి దేశ అభ్యున్నతికి దోహదపడిన ఉక్కు మహిళా అని కొనియాడారు.జయంతి శుభాకాంక్షలు తెలిపి ఆమె దేశం కోసం చేసిన విశేష సేవలను స్మరించుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మెరుగు రాజయ్య - PAC డైరెక్టర్,మాచర్ల జయాకర్,47వ డివిజన్ సీనియర్ నాయకులు మైసారపు సీరిల్ లారెన్స్,కుమ్మరి నీలక్క %-% 62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు,నర్సింగ్,పొగుల శ్రీనివాస్,బొంద్యాలు,శివరాం, ,రాము,రవీ, ఖైతరాజు,గణేష్,తీర్మాల్, విజయ్, రాజకుమార్,మధు, సుధాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులుమహిళా సోదరీమణులు పాల్గొని విజయవంతం చేసారు.

**శాయంపేటని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం..**

**గతపాలనలో అభివృద్ధికి నోచుకోలేదు..**

**గడిచిన రెండేళల్లో అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నాం**



గతపాలకుల పాలనలో అభివృద్ధికి నోచుకోని 31 డివిజన్ శాయంపేటను గడిచిన రెండేళల్లో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి న్యూ శాయంపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ.60 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణనికి భూమి పూజా చేశారు.అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబధిత అధికారులని ఆదేశించారు.పూర్తి గ్రామీణ వాతావరణంలో ఉన్న డివిజన్ ని గతంలో ఎవరు పట్టించుకోలేదని గడిచిన రెండేళ్లలో అత్యధికంగా నిధులు కేటాయించామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ లు మోహన్ రావు ,శివ శంకర్,డివిజన్ అధ్యక్షులు సురేందర్,సీనియర్ నాయకులు,కార్యకర్తులు అధికారులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద, వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి

**జిల్లా సంక్షేమ అధికారి తుల రవి.**







**తొలి అక్షరం ములుగు నవంబర్ 19 :**అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 ను పురస్కరించుకొని "వయోవృద్ధులు స్థానిక మరియు ప్రపంచ చర్యను నడిపిస్తున్నారు: మా ఆశయాలు, మా శ్రేయస్సు మరియు మా హక్కులు" అనే థీమ్ తో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది.

ఈ వారోత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం పై అవగా ర్యాలీని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి గారు పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వయోవృద్ధులు, వివిధ సమన్వయ శాఖల సిబ్బంది ర్యాలీ పూర్తిచేసిన అనంతరం కలెక్టరేట్ ముందు మానవహారం ఏర్పాటుచేసి అంతా వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం సంక్షేమాధికారి గారి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి గారు మాట్లాడుతూ...

వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద అని, వారే మన భవిష్యత్తుకు బలమైన పునాది అని, అలాంటి వారిని బలహీనులుగా చూడకుండా వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి అని అన్నారు.

ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్న కాలంలో పెద్దలు అంటే సమాజంలో ఎంతో గౌరవం ఉండేదని, ప్రస్తుతం నేటి ఉరుకుల పరుగుల సమాజంలో వయో వృద్ధులు వృద్ధాశ్రమాల్లో ఉండే పరిస్థితి రావడం బాధాకరం అని అన్నారు. మన ములుగు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వయో వృద్ధులైన తల్లితండ్రులను పట్టించుకోని వారసుల నుండి పట్టాలను రద్దు చేసి మళ్లీ తిరిగి ఆ వయోవృద్ధులైన తల్లితండ్రుల పేరు మీదనే పట్టాలను మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. వయోవృద్ధులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం రామ్మూర్తి గారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు , జిల్లా కలెక్టర్ ములుగు జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషకరం అని, వయో వృద్ధుల రక్షణ %డ% పోషణ చట్టం ఏర్పాటులో కూడా వారి యొక్క సహకారం ఇదేవిధంగా ఉండాలని కోరారు.జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున వయోవృద్ధులకు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు, కవితా పోటీలు వంటివి ఏర్పాటుచేయడం జరిగిందని, వీటివల్ల వయోవృద్ధుల శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ క్రీడలు %డ% పోటీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించి ఈ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి తుల రవి కి ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ ఫోరం ములుగు తరపున ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో ముందుగా జిల్లా వైద్య %డ% ఆరోగ్య సంక్షేమ శాఖ తరపున మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వయోవృద్ధుల వాడి పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల జిల్లా ఫోరం నాయకులు............ గార్లు, %ణజూా% ఓంకార్, వయోవృద్ధుల శాఖ ఇంచార్జ్ నాగేంద్ర, %ఖీ=ా% గణేష్, %ణవీజ% రమాదేవి, %ణజూఖ, జనూ%, సఖి, %ణఎజుఔ% విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




తొలి అక్షరం / మిర్యాలగూడ/ నవంబర్ 19 బుధవారం భారతరత్న ఇందిరా గాంధీ జయంతి ని వేములపల్లి మండల కేంద్రంలోని విప్లవత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథకంలో నడిపించిన దర్శినికురాలు భారతదేశపు తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వేములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పుట్టల (పెద్ద) వెంకన్న ఆధ్వర్యంలో ఆ ధీరవనితకు ఘన నివాళులర్పించిన , వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు, వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ,వేములపల్లి మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, వేములపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె హాజీ, కాంగ్రెస్ నాయకులు అమిరెడ్డి రామ్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మాతంగి చంటి, దైద గిరి, ఎన్. ఎస్. యు నాయకులు బొంగర్ల వినోద్, కాంగ్రెస్ నాయకులు ఎస్కె సోయల్, పగడాల వెంకన్న, బొంగర్ల సమాధానం (సైదులు) పుట్టల శ్రీనివాస్ (ఆటో), మాలి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# వేములపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**తొలి అక్షరం / మిర్యాలగూడ/ నవంబర్ 19** బుధవారం భారతరత్న ఇందిరా గాంధీ జయంతి ని వేములపల్లి మండల కేంద్రంలోని విప్లవత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథకంలో నడిపించిన దర్శినికురాలు భారతదేశపు తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వేములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పుట్టల (పెద్ద) వెంకన్న ఆధ్వర్యంలో ఆ ధీరవనితకు ఘన నివాళులర్పించిన , వేములపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు, వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ,వేములపల్లి మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, వేములపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే హాజీ, కాంగ్రెస్ నాయకులు అమిరెడ్డి రామ్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మాతంగి చంటి, దైద గిరి, ఎన్. ఎస్. యు నాయకులు బొంగర్ల వినోద్, కాంగ్రెస్ నాయకులు ఎస్కే సోయల్, పగడాల వెంకన్న, బొంగర్ల సమాధానం (సైదులు) పుట్టల శ్రీనివాస్ (ఆటో), మాలి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# అవుట్‌సోర్సింగ్ బకాయిలు విడుదల చేయండి

**పది నెలలుగా వేతనాల లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం**

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి. ఉద్యోగి మారేపల్లి కిరణ్ కుమార్**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మారేపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ....వేతనాలతోనే తమ కుటుంబం ఆధారపడి జీవనం కొనసాగుతుందని, అయితే గత పది నెలలుగా వేతనాలు విడుదల కాకపోవడంతో ఆర్థికంగా చితికిపోయే పరిస్థితికి చేరుకున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులు పలుమార్లు పై అధికారులను సంప్రదించినా ఫలితం శూన్యం అని అన్నారు.నిధులు ఇంకా రాలేదు.ఏజెన్సీతో మాట్లాడండి అనే జవాబే వస్తోందని పేర్కొన్నారు.ఏజెన్సీ అధికారులు కూడా ప్రభుత్వం నుంచి నిధులు అందలేదని చెప్తుండటంతో సమస్య మరింత తీవ్రతరం అయినట్లు వారు తెలిపారు.ఇంటి అద్దెలు, పిల్లల చదువు, వంటివి అనేక సంక్షోభంలో కూరుకు పోతున్నామని , ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ అడుగులో ఆర్థిక ఒత్తిడి పెరుగుతోంది. వేతనం లేక ఉద్యోగం చేయడం అసాధ్యం అయిందని సిబ్బంది వేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులు ప్రభుత్వంను అభ్యర్థిస్తూ...ఇకనైనా స్పందించి నిలిచిపోయిన వేతనాలను వెంటనే మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉపశమనం కల్పించాలని వారు కోరుతున్నారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగలుస్తులపై నిర్లక్ష్య వైఖరి వీడనాడాలని , తమకు నిలిచిపోయిన బకాయిలను విడుదల చేసి తమకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరాగాంధీ

## షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి నివాళి





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19**గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ “వీర్లపల్లి శంకర్” అన్నారు.

భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%, మహ్మద్ ఇబ్రహీం,చెంది తిరుపతి రెడ్డి, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,ఖదీర్, ఇసాక్,ముబారక్ అలీ ఖాన్, పాషా, మాధవలు యాదవ్, బచ్చలి నరేష్, అశోక్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28 న చలో సూర్యాపేట

# కల్లు గీత కార్మికుల రణభేరి ని జయప్రదం చేయండి

**ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదిలి రావాలి.**

**జిల్లా కేంద్రం లో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ :**

**జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా సీనియర్ నాయకులు కక్కెర్ల అశోక్ గౌడ్**





తొలి అక్షరం ములుగు నవంబర్ 19: కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో జరుగు కల్లుగీత పోరు కేక రణభేరి బహిరంగ సభను ములుగు జిల్లాలోని అన్ని సొసైటీల నుండి ఇంటికి గౌడ్ ఊరికో వాహనంతో కదలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు కక్కర్ల అశోక్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయ ఆవరణలో కల్లుగీత పోరు కేక చలో సూర్యాపేట బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం గడ్డం శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి నర్స య్య గౌడ్ కక్కర్ల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంక్షేమానికి 5000 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని తాటి చెట్ల నుండి పడిన బాధితులపెండింగ్ లో ఉన్న 13 కోట్ల రూపాయలు తక్షణమే బాధిత కుటుంబాలకు ఇవ్వాలని అలాగే కార్పొరేషన్ చెక్కులు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛను 4000 రూపాయలు ఇవ్వాలని ప్రతి కల్లుగీత కార్మికునికి సేఫ్టీ మొక్కులు అందించాలని ఏజెన్సీ ఏరియాలో గత 25 సంవత్సరాలుగా రద్దు కాబడిన సొసైటీలను తక్షణమే పునరుద్ధరణ చేసి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని 560 జీవో ప్రకారం తాటి ఈత చెట్ల పెంపకానికి పది ఎకరాల భూమి కొనివ్వాలని ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కల్లుగీత కమిటీ హాల్ నిర్మాణం చేయాలని జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు జరుగు సూర్యాపేట రణభేరి బహిరంగ సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున గీతా కార్మికు కదిరి రావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్ రంగు సత్యనారాయణ గౌడ్ , తాడ్వాయి మండల అధ్యక్ష కార్యదర్శులు గండు సదయ్య గౌడ్ తిర్రి సంపత్ గౌడ్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ ఎనగంటి బాలయ్య గౌడ్ తదితరులు 10 మంది గీత కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ జర్నలిస్టుల ఛలో కలెక్టరేట్

**జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కోసం..**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19**జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్న తీరుపై రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమానికి సంసిద్ధులయ్యారు. ఇందులో భాగంగా షాద్ నగర్ డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలి వెళ్లారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జె రాఘవేందర్ గౌడ్, నరేష్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు ఆధ్వర్యంలో డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలి వెళ్లారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్నందున వృత్తిలో నుంచి వెళ్లిపోయిన వారికి అక్రిడిటేషన్ కొనసాగుతున్నదనీ ఫిల్డ్ లో ఉండి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారికి కొత్తగా అక్రిడిటేషన్ ఇచ్చే పరిస్థితి లేదనీ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల పక్షాన ఆలోచన చేసి త్వరితగతిన స్టిక్కరింగ్ పద్ధతికి స్వస్తి చెప్పి.. కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలనీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, నరేష్ లు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేటు విద్యాసంస్థలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు జర్నలిస్టుల కోటాలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ డీఈవో ఇచ్చే లెటర్ ను విద్యాసంస్థల యాజమాన్యాలు కొన్ని పరిగణలోకి తీసుకోవడం లేదనీ దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థలో ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని జర్నలిస్టులు ముట్టడించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ జర్నలిస్టులు జర్నలిస్టులు ఆంజనేయులు గౌడ్, శ్రీశైలం, సలీం, మన్సూర్ అలీ ఖాన్, నరసింహారెడ్డి, ఖాజా సోహెల్, రాకేష్, షకీల్, నరేష్, మహేష్, శ్రీకాంత్, మన్సూర్ అలీ, కృష్ణ, జగన్, నరేందర్, శ్రీనివాస్,మురళి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై వస్తున్న వదంతులు నమ్మొద్దు

**ప్రభుత్వపరంగా ఇండ్లు కేటాయిస్తారు**

**చెప్పుడు మాటలు, సొంత నిర్ణయాలు వద్దు**

**లబ్ధిదారులకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య విజ్ఞప్తి**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19**షాద్ నగర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై వస్తున్న వదంతులను నమ్మొద్దనీ షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య మీడియాకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో కొందరు రాజకీయ దురుద్దేశంతో కావాలని ప్రజలను రెచ్చగొట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు విషయంలో తప్పుడు పద్ధతులు అవలంబిస్తున్నారని దీనివల్ల లబ్ధిదారులు అయోమయం నెలకొందని కొంతమంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెళ్తుండడం ఇదంతా మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. కొంతమంది డబ్బులు తీసుకొని ఇండ్లను కేటాయిస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో కూడా వాస్తవం లేదని ఇలాంటి వదంతులు నమ్మకూడదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు అధికారులు కేటాయిస్తారని దీనికి ప్రభుత్వం నియమ నిబంధనలు వర్తిస్తాయని అడ్డగోలుగా ఎవరో చెప్పిన మాటలు నమ్మి సమయం వృధా చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించి చర్యలకు గురికాకూడదని చెన్నయ్య తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు లబ్ధిదారులకు ప్రభుత్వం గుర్తించి వారికి నిబంధనల ప్రకారం ఇండ్లను కేటాయిస్తుందని అంతవరకు ఓపిక పట్టాలని అనవసరంగా ఎవరి మాటలో విని వదంతులు నమ్మి ఆందోళన చెందకూడదని చెన్నయ్య విజ్ఞప్తి చేశారు.

## లచ్చంపేట్ పాఠశాలను సందర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19**చౌదరిగూడ మండలం లచ్చంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో ముచ్చటించి చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.
అలాగే ఇటీవల విద్యార్థులకు పంపిన నోటు పుస్తకాలు అందినవా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంగా సీఎస్కే విల్లాస్

**సీఎస్కే విల్లాస్ లోని సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు వివరించిన కమిటీ సభ్యులు**

**సమస్యలపై త్వరగా స్పందించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**

**వినతి పత్రంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19**లక్షల రూపాయలు ఖర్చు చేసి సీఎస్కే విల్లాస్ లో విల్లాలు ఖరీదు చేసి యజమానులుగా మారిన సీఎస్కే విల్లాస్ లోని సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేసి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయాయి. విల్లాస్ లోని సమస్యలు అన్నిటిని తీర్చాలని ఈ రోజు సీఎస్కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్ –561/2025)
ఆధ్వర్యంలో, షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందించారు.
కాలనీలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.
ప్రధాన సమస్యలు

రహదారుల దుస్థితి
స్ట్రీట్ లైట్స్ పని చేయకపోవడం
డ్రైనేజ్ సమస్యలు
రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలతో కూడిన పొదల కారణంగా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు

ఈ సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ని అభ్యర్థించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు సమర్పించిన వినతి పత్రంపై సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ సునీత రెడ్డి స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య,అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, కోశాధికారి మ్యాన బాలకృష్ణ , జాయింట్ సెక్రెటరీ బిక్షపతి, దత్తు సలహాదారు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి:టీఎస్ యుటీఎఫ్

**ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 12వ మండల మహాసభలు**



తొలి అక్షరం/ఏన్కూర్19 నవంబర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బకాయిపడిన ఐదు డిఏలను,పిఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు,బానోతు రాందాస్ లు డిమాండ్ చేశారు.ఏన్కూర్ స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదిక (కూరపాటి పాండురంగయ్య ప్రాంగణంలో)మండల మహాసభలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 ఆగస్టు 23 ముందు నియామకం పొందిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. విద్యా కమిషన్ ద్వారా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలన్నారు.ఈ – కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు.అలాగే జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్, పిఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని,గిరిజన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్టిలకు నెల నెల వేతనాలు చెల్లించాలని,సిఆర్టి ల, కేజీబీవీల సర్వీసును క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏన్కూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బానోతు రామచంద్,ప్రధాన కార్యదర్శిగా మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా వి.శ్రీదేవి, జె.పుల్లయ్య, కోశాధికారిగా బి. నరసింహారావు ఎన్నికైనారు. కార్యక్రమంలో లక్ష్మి కుమారి,రాఘవరావు, శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు, శ్యాం కుమార్, హతిరామ్, చంద్ర ప్రకాష్,విజేత, అనసూయ, , నిర్మల, బి.నాగేశ్వరరావు, భావ్ సింగ్, భాస్కర్ రావు, , రమేష్, సదానందం, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను పట్టించుకోకపోతే ఉద్యమమే

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా (కేపీ)**

**తెలంగాణ వచ్చినా.. ప్రభుత్వాలు మారినా.. రాతమారని జర్నలిస్టుల బతుకులు**

**బీఆర్ఎస్ ..కాంగ్రెస్.. ఎవరొచ్చినా ఏమున్నది గర్వకారణం..?**

**జర్నలిస్టులు తెలంగాణ పోరాటం చేయలేదా.. అక్రిడియేషన్ కార్డులకు ఎందుకు ఇంత జాప్యం ఎందుకు..?**

**డీఈఓ చెప్పినా వినిపించుకొని విద్యాసంస్థలు..**

**జర్నలిస్టులను కరివేపాకులా నాయకులు వాడుతున్నారు**

**రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరుపై "జర్నలిస్టు కేపీ" సంచలన వ్యాఖ్యలు**

**రాజీలేని పోరాటాల ద్వారానే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం**

**చలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పణ**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19** తెలంగాణ కోసం ఓవైపు అక్షర పోరాటం చేశాం.. మరోవైపు ఉద్యమంలో పాలుపంచుకున్నాం.. తెలంగాణ వచ్చింది.. ప్రభుత్వాలు మారాయి.. కానీ జర్నలిస్టుల మా రాత మాత్రం మారలేదు.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జర్నలిస్టుల బతుకులు తెల్లారుతున్నాయి.. ఇంకా ఎంతకాలం వేడుక చూస్తారు.. అంటూ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ) ప్రభుత్వం పైనా, అధికారుల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు, విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. షాద్ నగర్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. టిడబ్ల్యూజేఎఫ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్ సైదులు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దీనివల్ల జర్నలిస్టు వృత్తి నుంచి తొలగించబడిన వ్యక్తులు కార్డులు ఉపయోగించుకుంటుండగా, కొత్త జర్నలిస్టులకు ఇప్పటివరకు కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు, డి పి ఆర్ ఓ తదితరులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉప ఎన్నికలు వస్తే హడావిడిగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు.. కానీ ఇన్నేళ్లుగా అక్రిడియేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా రంగంలో ఉంటూ నాయకులకు సేవ చేస్తూ జర్నలిస్టులు సాధించింది ఏమీలేదని అన్నారు. జర్నలిస్టులకు ఫ్లాట్లు ఇస్తామన్న ఆశలు కూడా నీరుగారిపోయాయని పేర్కొన్నారు. మనము సమాజంలో అందరి బాగోగులను పట్టించుకుంటాం.. కానీ మన బాగోగులు ఎవరూ పట్టించుకోరు.. ఇక్కడ కూడా మన సమస్యలు మనమే చెప్పుకోవాలి.. మనమే రాసుకోవాలి.. అంతే తప్ప మనకు ఎవరు మద్దతుగా రారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్.. కాంగ్రెస్ దొందు దొందే**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విషయంలో గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లకు దగ్గర పడుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్య ల గురించి ప్రస్తావన లేదని అన్నారు. జర్నలిస్టుల విషయంలో రెండు ప్రభుత్వాలు దొందు దొందే అన్నట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. గతంలో జర్నలిస్టుల మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటిదాకా ఒక్కటి కూడా అమలులోకి రాలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచేసి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చూసేవాళ్ళు జర్నలిస్టుల గురించి గొప్పగా చెప్పుకుంటారని, కానీ వాస్తవంలోకి వస్తే పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా జర్నలిస్టుల పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టు రాజేశ్వరి, షాద్ నగర్ జర్నలిస్టులు లక్కకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, నరేష్, రాకేష్, మన్సూర్ అలీ ఖాన్, సలీం, కృష్ణ, వారణాసి జగన్, షకీల్, అశోక్, ఖాజా సోహెల్, శ్రీకాంత్, శ్రీనివాస్, భైరమోని మహేష్, అదేవిధంగా జిల్లాలోని ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్, చేవెళ్ల, షాద్ నగర్, తదితర నియోజకవర్గాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి...

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం...**

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి...**

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ....**

**త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం...**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 19**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మా, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు.

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి....**

రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.